

## పోలింగ్ స్టేషన్‌ల పరిశీలన

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులకు ఈనెల 11న జరగనున్న ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకు నేందుకు ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ బండ కవిత లు పరిశీలించారు. శుక్రవారం పట్టణం లోని పలు పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11న ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జర గనున్నట్లు తెలిపారు. ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మున్సిపల్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించాలి

**ప్రజాపక్షం/మునగాల:** సోసైటీ పరిధిలోని రైతులకు యూరియా అందించి, ఇతర గ్రామాల రైతులకు సోసైటీ నుండి యూరియా ఇచ్చేదిలేదని, పాత పద్ధతి లోనే యూరియా సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొబైల్ యాప్‌పై అవగాహన లేని రైతులు యూరియా దక్కని పరిస్థితి ఏర్పడిందని, పాత పద్ధతిలోనే రైతులకు యూరియా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు స్వరాజ్యం, రైతుసంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య, దేశిరెడ్డి స్థాలిన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, మండవ వెంకటాద్రి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని మేళ్లచెరువు బైపాస్‌రోడ్డులోని ఎన్‌ఎస్‌పి కెనాల్‌లో గుర్తు తెలియని వృద్ధుడి మృత దేహం లభ్యమైదని హుజూర్ నగర్ ఎస్‌ఐ బండి మోహన్ బాబుఉ తెలిపారు. మృతునికి సుమారు (60) సంవత్స రాలు ఉండవచ్చని, చామనచాయ రంగులో ఉన్నాడని, ప్యాంటు, షర్టు లైట్ న్యవిబ్లూ కలర్ వేసుకుని ఉన్నా డని తెలిపారు. మృతదేహాన్ని గుర్తు పట్టినవారు హుజూ ర్‌నగర్ ఎస్‌ఐ 87126 86051 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## హుుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణ శివారులో వేంచేసి యున్న స్వయంభు ఫణిగిరి శ్రీ సీతరామచంద్రస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల హుండిలను శుక్రవారం లెక్కించగా రూ.1,01,993 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. గత సంవత్సరం రూ.53,535 రూపాయలు



రావడం జరిగిందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 48,458 రూపాయల ఆదాయం పెరిగిందని అన్నారు. లెక్కింపు కార్యక్రమంలో స్థానాచార్యులు ముడుంబ శ్రీనివాసచార్యులు, జగన్నాథచార్యులు, వెంకటప్రసాద్, మోహన్, ఆలయ అర్చకులు నారగాని నాథుని నర్సింహాచార్యులు, భాస్కరాచార్యులు, మురళీకృష్ణచార్యులు పాల్గొన్నారు.

# తక్కువ పనితీరు ఉన్నవారిపై క్రమశిక్షణ చర్యలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** 90శాతం కంటే తక్కువ పనితీరు ఉన్న వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో పారామెడికల్ సూపర్‌వైజర్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరి సమిష్టి కృషితో 100 శాతం మాతా శిశు ఆరోగ్య సంక్షేమ సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేయా లని సూచించారు. ఈనెల 5న రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ డైరెక్టర్లు, టివివిపి కమీష నర్ నిర్వహించిన సంయుక్త సమన్వ సమీక్ష సమావే శంలో సూచించిన అంశాలన్నింటిని తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి విభాగానికి చెందిన ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, పారామెడికల్ సూపర్‌వైజర్లు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తమ విధులు, బాధ్య తలను క్రమశిక్షణతో, పరస్పర గౌరవ మర్యాదలతో నిర్వర్తించి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. అనంతరం ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జి చంద్రశేఖర్, డాక్టర్ కోటి రత్నం, డాక్టర్ నాజర్ తబాస్ తమ తమ కార్యక్రమాలకు సంబంధించిన లక్ష్యాలు, సాధించవలసిన సూచికలు, అనుసరించా ల్సిన విధానాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లాలోని సిహెచ్‌ఓలు, ఎంపిహెచ్‌ఈఓలు, ఎంపిహె చ్‌ఎస్‌లు, కీటకజనిత వ్యాధుల, సంక్రమిత వ్యాధుల నివారణ చర్యల సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్న వాహనంపై యోగానంద లక్ష్మి నృసింహ స్వామి దర్శనం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** శ్రీయోగానంద లక్ష్మి నృ సింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం రాత్రి స్వామి అమ్మవార్లను పొన్న వాహ నంపై ఊరేగించారు. పొన్న వృక్షం అంటే కల్పవృక్ష మని అర్థం కల్పవృక్షం పై నుంచి స్వామివారు దర్శిం చుకున్న భక్తులు తరించారు. సకల కోరికలను తీర్చగ లిగే శక్తిసామర్థ్యాలను కల్పవృక్షానికి భగవానుడు అనుగ్రహించడం అటువంటి పొన్న వాహన సేవలో ఉన్న స్వామి వారిని దర్శించడం ఎంతో అదృష్టమని ఆలయ అర్చకులు తెలిపారు. వాహనం ద్వారా స్వామివారు గోపాలకృష్ణుడిగా అవతారమెత్తి మురళి గానముతో అలరిస్తారన్నారు. అంతకుముందు లక్ష్మి నృసింహ స్వామి అమ్మవారులకు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, కృష్ణకుమారి దంపతులు, చిల్లంచర్ల విద్యాసాగర్, శ్రీధర్ రెడ్డి, జెర్రిపోతుల సోమయ్య, అర్చకులు రాంబాబు, యోగానంద దీక్షిత్, పవన్ కుమార్, మాధవాచార్యులు పాల్గొన్నారు.

## రెండవ రోజూ కొనసాగిన న్యాయవాదుల నిరసనలు




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రంగారెడ్డి జిల్లా చేవెళ్లకు చెందిన మహిళ న్యాయవాది స్వప్న హత్యను ఖండిస్తూ విధులు బహిష్కరణ, నిరసన కార్యక్ర మాలు చేపట్టిన న్యాయవాదులు రెండవ రోజు శుక్ర వారం తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. హత్య నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, విధి నిర్వహణలో అలసత్వం వహించిన పోలీస్ అధికారులపై కూడా తగు చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తమ ఆందోళనలు ఉధృతం చేస్తామని న్యాయవా దులు హెచ్చరించారు. అంతకు ముందు న్యాయ మూర్తులకు బార్ అసోసియేషన్ తీర్మాణ కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చెనగాని యాదగిరి, సత్యనారా యణ, కమతం నాగార్జున, ఉప్పుల గోపాలకృష్ణ మూర్తి, కొట్టు సురేష్, చక్రాల వెంకటేశ్వర్లు, రామల క్ష్మారెడ్డి, శ్రీనునాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

## బిసిల ఓట్లు బిసిలే వేసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమై బీసీల ఓట్లు బీసీలే వేసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను బీసీలు ఆద రించి ఓట్లు వేసి గెలిపించుకోవాలని శుక్రవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పట్టణంలోని అమ రవీరుల స్థూపం వద్ద చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ స్థానాలంటే కేవలం అవేవో అగ్రకులాలకు రిజర్వేషన్లు అన్నట్లు ఫీల్ అవు తున్నారని,జనరల్ స్థానాలు వారికి అగ్రిమెంట్ అన్న ట్లుగా అన్ని పార్టీలు ఆ విధంగానే ఆలోచిస్తున్నా యని, బీసీలంతా ఐక్యమై బీసీల ఐక్యమత్యాన్ని చాటి జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాల న్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్ర బెల్లి దుర్గయ్య, గుండెబోయిన నాగేశ్వర్‌రావుయా దవ్, బంటు కవిత, ఎస్పీ నాయుడు,చిత్రం ఉమా, గిరిజన సమాఖ్యజిల్లా కార్యదర్శి ధీరావత్ లింగనా యక్, విజయలక్ష్మి, శ్రీలత, పార్వతి, వెంకటేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధే లక్ష్యం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** చేనేత పరిశ్రమ మెరుగుపడాలన్నా వార్డు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించాలన్నా తనను కౌన్సిలర్‌గా భారీ మెజారి టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 13వ వార్డు అభ్యర్థి సూరేపల్లి రాధిక రమేష్ ఓటర్లను కోరారు. శుక్రవారం ఆయన గెలుపు కోసం ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్య క్షులు పాక మల్లేష్ యాదవ్, భారత వాసుదేవ్, అడ్వ కేట్ మక్తాల నరసింహ, మాజీ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గోలి యాదగిరి, గుండు శ్రీరాములు, సూరేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అరుణోదయ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** అరుణోదయ సూర్యాపేట జిల్లా 9వ మహా సభను విజయవంతం చేయాలని కోరుతూ అరుణోదయ సాంస్కృ తిక సమైక్య జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణో దయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయగిరి, కాంచనపల్లి సైదు లులు మాట్లాడుతూ జిల్లా 9వ మహాసభలు ఈనెల 20న మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పీడిత ప్రజల పక్షా న గళమిప్పుతూ దోపిడి, పీడన, అసమానత, అణిచివేతలపై తమ కళారూపాలను ఆయుధంగా ఎక్కుపెట్టి అరుణోదయ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తడకమల్ల సంజీవ్, ఎర్ర ఉమేష్, బొల్లి వెంకన్న, గండు నాగేష్, సామ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై చర్యలు



చర్యలు తీసుకుంటూ వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నాము.

| | | |
|---|---|---|
| 1. | తమ్మిశెట్టి రాము, | 1వ వార్డు |
| 2. | రాయల వెంకటేశ్వర్లు | 8వ వార్డు |
| 3. | అమరవరపు ప్రవీణ్ | 12వ వార్డు |
| 4. | రణబోతు రాంరెడ్డి | 12వ వార్డు |
| 5. | దగ్గుపాటి బాబురావు | 14వ వార్డు |
| 6. | వల్లపుదాసు కృష్ణ | 19వ వార్డు |
| 7. | షేక్ సైదా మేస్త్రీ | 19వ వార్డు |
| 8. | చింతకాయల రాము | 20వ వార్డు |

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా నామినేషన్లు వేసిన రెబల్ అభ్యర్థులు వారికి సపోర్ట్ చేసిన పార్టీ నేత లపై సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య చర్యలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచే సిన 8 మందిని సస్పెండ్ చేస్తూ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన వారిలో 1వ వార్డుకు చెందిన రాయల వెంకటేశ్వర్లు, 12వ వార్డుకు చెందిన అమరవరపు ప్రవీణ్, రణబోతు రాంరెడ్డి, 14వ వార్డుకు చెందిన దగ్గుపాటి బాబురావు, 19వ వార్డుకు చెందిన వల్లపుదాసు కృష్ణ, షేక్ సైదామేస్త్రి, 20వ వార్డుకు చెందిన రాము ఉన్నారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన పంచాయితీ కార్యాల యంలో పారిశుద్ధ్య కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించుట, డ్రైడే, ఆయిల్ బాల్ గురించి, డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, లీకేజీలను అరికట్టడం, వాటర్ క్లోరినేషన్ చేసే విధానం, బ్లీచింగ్ ఫౌడర్ కలిపే మోతాదు, పిపిఎం ఎంత ఉండాలి, లాక్‌మెయింటెన్స్ పరిశీలనతోపాటు పలు అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునా యక్, ఉపసర్పంచ్ రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిక్షయ శివిర్ క్యాంపులో పరీక్షల నిర్వహణ



**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక నిక్షయ శివిర్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వ హించారు. మండల వైద్యాధికారి డాక్టర్ బి నగేష్ మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాలు, టిబి వ్యాధి సంక్రమించు విధానం, నివారణ చర్యలను, టిబి వచ్చిన వారికి చికిత్స విధానం, వారి నుండి ఇతరు లకు రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరు నెలలు ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేసిన మందులు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో సిబ్బంది బిచ్చు నాయక్ కుంభం వీరయ్య, ప్రసాద్, మాధ వరెడ్డి, వాణి, వస్రిత, గిరిజ పాల్గొన్నారు.



## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని మాజీ జిల్లా పరిషత్ సభ్యురాలు గోలి ప్రణిత పింగళి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం వారి ఆర్థిక సహాయంతో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి మార్చిలో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షల వరకు అల్పాహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాలశ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్పాల్గొన్నారు.

## గెలుపు లాంఛనమే



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** గత 40 సంవత్సరాలుగా నిత్యం ప్రజల్లోనే ఉంటూ అభివృద్ధికి పాటుపడుతూ అంకితమై సేవ చేస్తున్న తనకు మున్సిపాలిటీ ప్రజల 12వ వార్డు ఓటర్ల సంపూర్ణ మద్దతు ఉన్నదని గెలుపు లాంచనమేనని ఆ వార్డు చైర్మన్ కౌన్సిలర్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు విజయంపై సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. సహకార సంఘం అధ్యక్షులు భారత వాసుదేవ్, మార్కండేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ, ఉప్పలయ్య, గోలి యాదగిరి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగంధర్, ప్రధాన కార్యదర్శి అరవింద్ ఉన్నారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో ప్రాచీన శివాలయం వద్ద మహా శివరాత్రి నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివాలయ అధ్యక్షుడు పాలకూర్ల సతీష్ మాట్లాడుతూ శివాలయంలో జరగనున్న బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఉత్సవాలు సమయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు రథోత్సవం వంటి కార్యక్రమాలు జరగనున్నట్లు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరి, వీరమల్ల కేశవులు, యాదయ్య, సూరేపల్లి జవహర్, ఆలయ పూజారి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థుల కృషి అభినందనీయం




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహించిన గ్రామ వికాస్ శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో విద్యార్థుల సేవాభావం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కృషి అభినందనీయమని సర్పంచ్ తునికి లక్ష్మి రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రీతి జీవన్ మాట్లాడుతూ శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఘట్కేసర్‌కు చెందిన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహించిన క్రీడ, సాహిత్య పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రామ వికాస్ శిబిరాన్ని విజయవంతంగా ముగించడానికి సహకరించిన గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సత్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన సర్పంచ్, పాలకవర్గం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలను నూతన పాలకవర్గం సభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థులను చదువులో ఉత్తీర్ణత శాతం, క్రమశిక్షణ పెంచేలా బోధనలు చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంరక్షణ, వసతులపై ఆరాతీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని లేనిచో చర్యలు తప్పవని అన్నారు. గ్రామములో వీధి దీపాల సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్ట బాలక్రిష్ణ యాదవ్, వార్డు సభ్యులు నల్లరాజు, గుంటి రాజు, ధ్యానబోయిన నవీన్, పోచయ్య, పరమేష్, యువకులు ఆరె శేఖర్, విజయ్, పిట్టల రాజు, జేరిపోతుల పవన్, గొట్టి అజయ్ పాల్గొన్నారు.

## 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఈనెల 12న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు కోరారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఎఐటియుసి, సిఐటియు, ఐఎన్‌టియుసి, బిఆర్ఎస్‌వి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి లు మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. కార్మికులంతా సంఘటితంగా ఈనెల 12న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ యాకుబ్, తుమ్మల సైదయ్య, దోసపాటి బిక్షం, కుర్ర వెంకన్న, కొత్తపల్లి రవి, చల్ల సుబ్బయ్య, సత్యనారాయణచారి, పిట్ల వెంకటి, సందీప్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో వెక్కిరిస్తున్న శిలాఫలకాలు

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

**ప్రజాపక్షం/కోదాడ:** అవినీతి అబద్దాల ఆర్భాటం కలగలిపితే ఆది ఉత్తం అని, రెండు సంవత్సరాల కాలంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, నిధుల మంజూరులో కోట్లలో చూపిస్తూ ఆచరణలో మాత్రం అభివృద్ధి పనులు ఒక్క అడుగు ముందుకు వేయలేదని, ఆయనవన్ని ఉత్తరప్రగల్భాలేనిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కోదాడ నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని చెప్పుకోవడం తప్పా ఆచరణలో శంకుస్థాపనలకే పరిమితమని స్పష్టం చేశారు. అందుకు కోదాడ నియోజకవర్గంలోని శిలఫలకాలే సాక్షిభూతాలన్నారు. శంకుస్థాపనలు చేసి ఒకటిన్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ తట్టెడు మట్టిపోయలేదని ఇప్పటికే ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. కోదాడ వంద పడకల ఆసుపత్రి టిఆర్ఎస్ హాయంలోనే మంజూరు అయిందని, ఈ అంశంపై అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసిన విషయాన్ని గుర్తు చేస్తూ జీవో కాపిని విలేకరులకు చూపించారు. ఉత్తం ప్రగల్భాలే ఎద్దేవా చేశారు. బస్టాండ్ అభివృద్ధికి 17.90 కోట్లు మంజూరు చేసిన నిధులు కాగితానికే పరిమితం అని శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. రెండు నియోజకవర్గాల్లో చేపట్టిన ఎత్తిపోతల పథకాలు ఒక్కటి కూడా ఉపయోగంలోకి రాలేదని విమర్శించారు. కావాలనే బిఆర్ఎస్ కౌన్సిలర్ల అభ్యర్థులను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బెదిరిస్తున్నారని ఆరోపించారు. అవసరమైతే ప్రత్యక్ష దాడులకు దిగుతామని ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం, బాబు, శెట్టి సురేష్ నాయుడు పాల్గొన్నారు.





## మిర్యాలగూడ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌కు ఓటెయ్యాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ సమగ్రాభివృద్ధి జరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా ప్రజలు ఆశీర్వదించాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లు కోరారు. పట్టణంలోని 29, 30, 31 వార్డు అభ్యర్థులను గెలిపించాలని శుక్రవారం రోడ్‌షోలో వారు మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాతనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే అభ్యర్థులను ప్రకటించడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్.జావిద్, ఆలగడప గిరిధర్, చిలుకూరు బాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలకు నలంద విద్యార్థులు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 8న హైద్రాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరగబోయే జాతీయ స్థాయి కరాటే పోటీలకు మండలంలోని వెంకటాద్రిపాలెం, కేశవ్‌నగర్ కాలనీలో గల నలంద విద్యాలయం పాఠశాల విద్యార్థులు ఆరుగురు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి, కరస్పాండెంట్ జొన్నలగడ్డ రజినిలు తెలిపారు. శుక్రవారం ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించి మాట్లాడారు. ఎల్లో బెల్ట్ అండర్ 12 విభాగంలో బండారి చందన, చేపూరి వంశీ, అండర్14 విభాగంలో చేపూరి వర్షిత, కెతావత్ ఉదయ్ శ్రీ, రమావత్ దీపిక, రమావత్ స్రవంతిలు ఎంపికయ్యారని తెలిపారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు. కరాటే మాస్టర్లు పోతుగంటి శ్రీనివాస్, సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు ఫాతిమా, రాణి, ధనమ్మ, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపిస్తేనే అభివృద్ధి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సంక్షేమ ప్రజలకు అందుతుందని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి ఓటర్లను ఉద్దేశించి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పోచంపల్లి మున్సిపాలిటీలో ముక్తాపూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 1వ వార్డు కౌన్సిలర్‌గా గుండ్ల నవనీత వేణు గౌడ్ భారీ మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత మనందరిదని ఆయన ప్రచారంలో కోరారు. మాజీఎంపీటీసీ గుండ్ల హరిశంకర్, శ్రీ చెన్నకేశవ స్వామి టెంపుల్ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, పోచంపల్లి టౌవన్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు చంద్రమౌళి గౌడ్ పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో విఫలం

**ప్రజాపక్షం/మునగాల:** రైతులకు సరిపడా యూరియా పంపిణీలో రాష్ట్రప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిఆర్ఎస్ నాయకుడు ఉడుం కృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నూతనంగా యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయంతో క్షేత్రస్థాయిలో రైతులు అనునిత్యం ఇబ్బందులు పడుతున్నారని అరోపించారు. ఎల్‌పి రామయ్య, గురుమూర్తి పాల్గొన్నారు.



## సర్పంచ్ యుగేందర్‌రెడ్డికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** యునైటెడ్ క్రిస్టియన్ సర్వీస్ సొసైటి మండల అధ్యక్షుడు ఏకుల సామ్యూల్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. సొసైటి అధ్యక్షుడు సామ్యూల్ ఆధ్వర్యంలో ఆ సొసైటి సభ్యులు సర్పంచ్ యుగేందర్‌రెడ్డికి కమిటి హాల్ నిర్మాణం కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యుగేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని క్రిస్టియన్ సొసైటిల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షుడు సాలేము రాజు, ప్రధాన కార్యదర్శి దయాపతి, జాయింట్ సెక్రటరీ అబ్రహం, ట్రెజరర్ హవీల్‌కుమార్, ఆడిటర్స్ డానియల్ రాజు, శ్యాంసన్, అడ్వైజర్లు దేవకుమార్, ఎలిషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఫిలిప్, పౌల్, గిరి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో గెలుపు ఖాయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని అదే నమ్మకంతో మున్సిపాలిటీలో గెలుపు ఖాయమని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు పై నమ్మకం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ చైర్మన్ 13 వార్డుల అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. చైర్మన్ 12వ వార్డు అభ్యర్థి గుండు మధు 13వ వార్డు అభ్యర్థి చింతకింది శ్వేత కిరణ్, ఏడో వార్డు అభ్యర్థి రాపోలు కావ్య వేణు, జిల్లా ఇన్చార్జి నంద్యాల దయాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందనలు




**ప్రజాపక్షం/గుండాల;** ఆలేరు నియోజకవర్గంలోని కొలనుపాక ఉన్నత పాఠశాలలో 5, 6 తేదిలలో నిర్వహించిన సిఎం కప్ 2026 క్రీడల్లో గుండాల మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలకు చెందిన బాలుర కబడ్డీ జట్టు ద్వితీయ బహుమతి పొందడంతో శుక్రవారం మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాము ఆధ్వర్యంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి కబడ్డీలో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించారు.

## మున్సిపల్ అభివృద్ధే లక్ష్యం

**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ ప్రచారంలో భాగంగా బీజేపీ పెద్దవూర మండల అధ్యక్షుడు పల్సా రవి,మండల ఉపాధ్యక్షులు సుమన్ నాయక్, గణేష్ తంగా రాజు తెలిపారు.

## ప్రచారంలోదూసుకెళ్తున్న అలకుంట్ల ఝాన్సీరాణి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొం డ 18వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేట్ అభ్యర్థిగా ఆలకుంట్ల ఝాన్సీరాణి నాగరత్నం రాజు సింహం గుర్తు పైన ఓటు వేయాలని శుక్రవారం పట్టణంలోని 18వ డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను గెలిపిస్తే డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని భావించిన ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు చిగుర్ల లలిత సురేష్, సింగం రమణ లు పోటీ నుంచి స్వచ్ఛందంగా ఉపసంహరించుకొని తమకు మద్దతు ఇచ్చారని తెలిపారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజలు నుండి మంచి స్పందన వస్తుందని తమను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి వడ్డెబోయిన రామకృష్ణ, గట్టిగొర్ల వెంకన్న యాదవ్,రామాచారి,నడ్డి మురళి,గట్టి గొర్ల స్వామి,అంబటి సాయి, నాంపల్లి సాయి,తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువ కంపు ముంచేస్తోంది



**పందులు స్వైరవిహారం..దోమల బెడతా**

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలోని మూసీ రోడ్డులోని మూడో వార్డు బ్రహ్మంగారి గుడి ఎదురుగా సందు శాంతినగర్ డ్రైనేజీ కాలువ పూర్తిగా నిండిపోయింది. తాపీ మేస్త్ర భవనం పక్కన మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. కాలువలో పందులు స్వైరవిహారం చేస్తుండగా దోమల బెడద పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలం వారి కుంట నిండితే చాలు వీధుల వెంట మురుగు నీరు ప్రవహిస్తోందని స్థానికులు చెబుతున్నారు. కాలువలో పూడికతో పాటు చెత్తాచెదారం, ప్లాస్టిక్ డబ్బాలు పేరుకుపోయాయని ఆరోపిస్తున్నారు. మురికి కాలువపై బండలు వేసి దోమల బెడతను నివారించాలని, తాపీ మేస్త్ర భవనం పక్కన కల్వర్టు నిర్మించి నీరు ఎర్రకుంటకు వెళ్లేలా శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు.ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ స్పందిస్తూ, కాలువ పూడికను తొలగించి నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తక్షణమే పరిశీలనకు మున్సిపల్ సిబ్బందిని పంపించినట్లు చెప్పారు.

## దోనియాల గ్రామ అభివృద్ధికి కృషి




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని దోనియాల గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని ఆ గ్రామ సర్పంచ్ ఇరిగి రామకృష్ణ అన్నారు. శుక్రవారం సాగర్ రోడ్డులో దోనియాల గ్రామానికి వెళ్లే గేటు వద్ద దోనియాల గ్రామ ఊరి పేరు సూచిక బోర్డును ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులతో, ఎంఎల్ఏ బాలునాయక్, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిల సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. త్వరలో గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణం, శివాలయ కమిటిని గ్రామ ప్రజల సహకారంతో వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలిమినేటి లింగయ్య, వార్డు సభ్యులు బుడిపాక దీపిక ఆంజనేయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది లక్ష్మయ్య, బుచ్చయ్య, అంజమ్మ పాల్గొన్నారు.

## వనం పరుశరాములు మృతికి సంతాపం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని మూసి రోడ్డులో వనం పరుశరాములు అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు పరామర్శించిన వారిలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు చౌగోని వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన దశరథ, కోశాధికారి చౌగోని నాగయ్య గౌడ్, డైరెక్టర్‌లు తండు వెంకటేశ్వర్లు గౌడ్, బొప్పని సైదులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్కె. నవీద్‌కు మద్దతుగా శుక్రవారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ సతీమణి జ్యోతిప్రసన్న ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలిసిన జ్యోతిప్రసన్న ప్రజా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరంగా తెలియజేశారు. భవిష్యత్తులో దేవరకొండ పట్టణం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని ఆమె స్పష్టం చేశారు. ప్రచారం సందర్భంగా జ్యోతి ప్రసన్న ప్రజల సమస్యలను విని, వాటిని త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తులు, మహిళా సంఘాలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## చిన్నారులకు అన్నప్రాసన

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలములోని అజలాపురం గ్రామ పంచాయతీ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన సర్పంచ్ రొక్కం భాస్కర్ రెడ్డి హాజరై ఆయన చేతుల మీదుగా చిన్నారులకు అన్నం తినిపించి ఆశీర్వదించారు. సిడిపిఓ సక్కుబాయి మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన ప్రతి బిడ్డకు తల్లిపాలతో పాటు అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వము అందిస్తున్న బాలామృతము, తోపాటు ఇతర పోషక పదార్థాలను , చిన్నారులతో పాటు గర్భిణీలు, బాలింతలు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీలత శ్రీధర్, సూపర్వైజర్ యశోద, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ శోభ, జయమ్మ, ఆయా వెంకటమ్మ, గర్భిణీలు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా



**ప్రజాపక్షం/హాలియా:** హాలియా మున్సిపాలిటీలోని ఐదవ వార్డు అభివృద్ధికి లక్ష్యంగా పనిచేస్తానని స్వతంత్ర అభ్యర్థి రావుల లక్ష్మమ్మ అన్నారు. హాలియా మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆమె శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్యావంతురాలైన నేను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తూ ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నానని వీటిని పరిష్కరించేందుకు వార్డు ప్రజలు తనకు చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావుల లింగయ్య యాదవ్, వెంపటి అశోక్, కోమటి మధు, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు జరిగే మహాశివ రాత్రి మహోత్సవాల కరపత్రాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఉప్పల రమేష్,ధర్మకర్తలు కందాల ప్రవీణ రత్నారెడ్డి,చెన్నా చంద్రశేఖర్,కొండ వెంకన్న గౌడ్,బొప్పని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 36వ డివిజన్లో పుట్ట వెంకన్న ప్రచారం

ప్రజాపక్షం/నల్లగొండ : కాంగ్రెస్ బలపరిచిన 36వ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి పుట్ట వెంకన్న విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లతో మమేకమవుతున్నారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం నల్గొండ పట్టణంలోని 36వ డివిజన్లో పుట్ట వెంకన్న ప్రచారంలో దూసుకెళ్తూ తనను గెలిపిస్తే ఈ డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఒకసారి ఓటు వేసి గెలిపిస్తే మంత్రి కోమటిరెడ్డి సహకారంతో సంక్షేమ పథకాలు అన్ని ప్రతి గడపకు చేరవేయడంతో పాటు అభివృద్ధిలో ఈ డివిజన్ ని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి బత్తులఊషయ్య, సూరెడ్డి సరస్వతి,అంజిరెడ్డి, వెంకటయ్య, సైదులు, రేణుక, వంగాల యాదమ్మ తదిరులున్నారు.





## ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల డెవలప్మెంట్ కోసం మూడవ వార్డు మెంబర్ పూదూరి ఆంజనేయులు గౌడ్ రూ.10 వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు జ్యోతికి శుక్రవారం అందజేశారు. ఈ కార్య క్రమంలో వార్డ్ మెంబర్ రామకృష్ణ, మహేష్ యాదవ్, దిరావత్ స్వామి నాయక్, వాంకుడోత్ స్వామి నాయక్ పాల్గొన్నారు.

## ఆటపాటలతో విద్య అంగన్‌వాడీతోనే



ప్రజాపక్షం/త్రిపురారం: ఆటపాటలతో విద్య అంగన్వాడీలతో నే సాధ్యమని ఐసిడిఎస్ సూపర్వై జర్ మల్లేశ్వరి స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ అన్నారు. శనివారం త్రిపురారంమండలంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ భాగంగా మూడు సంవత్సరాలు నిండినఅక్షరా భ్యాసం 6 సంవత్సరాల నిండిన పిల్లలకు అన్నప్రా సనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి టీచర్ శైలజ చింతకాయల యాదయ్య తది తరులు పాల్గొన్నారు.

## రథోత్సవం



ప్రజాపక్షం/నాంపల్లి: మండలంలోని మేళ్ళ వాయి గ్రామంలో వెలసిన శ్రీ అందెబండ లక్ష్మీన రసింహస్వామి రథోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా స్వామివారికి వేద పండితుల మంత్రోచ్చారణలతో యాజ్ఞులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కట్న కానుకలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నా రు. స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి రథో త్సవం జై శ్రీ లక్ష్మీనరసింహస్వామి అని జై కొడు తూ చిన్నారులు, యువత ,పెద్దలు ఎంతో ఉత్సా హంతో తాడుతో రథాన్ని లాగారు. ఇట్టి జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరిపారు. ప్రజలు విచ్చేసి ఆసక్తిగా తిలకించారు.

## జన కుల గణన నిర్వహించాలి

ప్రజాపక్షం/నకిరేకల్ : త్వరలో నిర్వహించే జన గణనలతో పాటు కుల గణన కూడా నిర్వహించా లని బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు బోల్లి కొండ లింగయ్య,బహుజన మహాసభ జిల్లా నాయకులు చెట్టుపల్లి కాశీరాం డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 1936 నుండి నేటి వరకు జన కుల గణన నిర్వ హించలేదన్నారు. మూడు దశాబ్దాలుగా ఓబీసీ రిజర్వేషన్ కోసం జరిగిన పోరాట ఫలితంగా ప్రధాని నరేంద్ర మోదీ జన గణన తో పాటు కుల గణన చేపడతామని కేంద్ర క్యాబినెట్ సమావే శంలో నిర్ణయించారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ఓటర్లు తనను ఆద రించి ఓటు వేసి గెలిపిస్తే 30వ వార్డును అభివృద్ధి చేస్తా నని కాంగ్రెస్ పార్టీ 30వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నామా అరుణప్రవీణ్ అన్నారు. శుక్రవారం వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో ప్రధానంగా మురుగు కాల్వలు, రోడ్లు, వీధి దీపాల సమస్యలు ఉన్నా యని ప్రజలు తాను ప్రచారానికి వెళ్తున్న సమయంలో చెబుతున్నారని తనను కౌన్సిలర్‌గా గెలిపించగానే వాటిని పరిష్కరిస్తానని చెప్పారు. అధికార పార్టీతోనే అభి వృద్ధి సాధ్యమవుతుందని ఓటర్లు గుర్తించాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను ముందుకు సాగుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సైదిరెడ్డి, పాలడుగు వెంకట్, నామా సైదులు, నరెడ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## 36వ డివిజన్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా శ్రమిస్తా



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 36 వ డివిజన్లో స్వతంత్ర అభ్యర్థిగా గంట్ల అనంతరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసం దర్భంగా మాట్లాడుతూ నల్లగొండ కార్పొరేషన్లో 36వ డివిజన్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా నేను శ్రమిస్తా నని ఇచ్చిన మేనిఫెస్టో కచ్చితంగా అమలు చేస్తా నని,స్వంత నిధులతో పెట్రోలింగ్ వెహికల్, డివిజన్ అభి వృద్ధి కమిటీ, సత్వర పరిష్కారం కోసం డిజిటల్ యాప్, స్వంత ఖర్చుతో ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులకు బీపీ, షుగర్ మందుల పంపిణీ, నిరుద్యోగ యువతకు కెరీర్ గైడెన్స్, ప్రతి కాలనీలో చెట్ల పెంపకం ఉచిత స్టడీ హాల్ ఏర్పాటు చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి ఇప్పుడు జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో విజిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈకార్య క్రమంలో గంట్ల అనంతరెడ్డి, పద్మ,యాట సునీత, మాధవి,అనూష,రజిత,హేమలత,ఎలిజాల శంకర్, సాయి చరణ్,లవ కుమార్, పర్వత రెడ్డి పాల్గొన్నారు.

## మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించండి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే 48వ వార్డుల అభివృద్ధి సాధ్యపడుతుందని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు, జూలకంటి రంగారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 18, 19, 36, 37, 38, 46, 47 వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడలో గతంలో తాము చేసిన అభివృద్ధే తప్పా కాంగ్రెస్ చేసింది శూన్యమన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజలను మభ్య పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే అభ్యర్థులకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బల్లెం అయోధ్య, ఎర్రమల్ల దినేష్, నక్క సంధ్య, వలపట్ల వినోద్‌కుమార్, అలీం, గయాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బ్రహ్మారథం పడుతున్నారు

ప్రజాపక్షం/దేవరకొండ; మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో 3, 15 వార్డులలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి 2 వ వార్డులో అభ్యర్థి పొట్ట మురళి, 3వ వార్డులో అభ్యర్థి అంకూరి వాణి అమర్‌నాథ్, 15వ వార్డులో అభ్యర్థి జాకిరియా బేగం జానీబాబ కారు గుర్తుపై ఓటు వేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.

## రద్దు చేయాలి

ప్రజాపక్షం/నాంపల్లి:రైతులు యూరియా కొరకు తీవ్ర ఇబ్బందులు పట్టించుకునే నాధుడే కరువని, యూరియా ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి చంద్రమౌళి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మండలం లో శుక్రవారం అగ్రికల్చర్ ఆఫీసు ముందు రైతుల ధర్నా లో పాల్గొని మాట్లాడారు.



## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాపక్షం/హాలియా: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో హాలియాను మున్సిపాలిటీ చేయడంతో పాటు దాని అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మరోకసారి తమ పార్టీ అభ్యర్థు లను గెలిపించి అభివృద్ధి చేయూతనివ్వాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా శుక్ర వారం ఆయన 9 వ వార్డులో తమ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్గొండ సుధాకర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో 9వ వార్డు అభ్యర్థి నల్గొండ సుధాకర్ ముఖ్య నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



## 1వ వార్డులో కాంగ్రెస్ జోరు

ప్రజాపక్షం/నందికొండ : మున్సిపాలిటీ 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం రోజురోజుకూ వేగం పుంజుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాడికి నాగమల్లేశ్వరి రాజగోపాల్ రెడ్డి గారి గెలుపు కోసం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శి స్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వార్డులో తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ నూతన కళాశాల కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నాగార్జున ప్రభుత్వ(ఎన్‌జి) కళా శాల పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ నూతన కళాశాల కమిటీని శుక్ర వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..అధ్యక్షునిగా జె దినేష్, జనరల్ సెక్రటరీగా శ్వేత,కోశాధికారిగా ప్రభాకర్,కార్యనిర్వాహక అధికా రిగా కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా రమ లను అధ్యాప కులు ఏనుకున్నారు. నూతన ఎన్నికైన కమిటీ అధ్యక్షులు మాట్లాడు తూ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కమిటీలను ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : జిల్లాలోని అన్ని కార్యాలయాలు, సంస్థలు,ప్రభుత్వ ,ప్రైవేటు గాలకు చెందిన సంస్థల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2011 ప్రకారం ఉర్వకంగా అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి హరిత సూచించారు. షి బాక్స్ పోర్టల్ వటి సైట్ ఐసి ఏర్పాటు చేయని లేదా ఐసీ వివరాలను పోర్టల్ లో చేయని సంస్థలపై చట్టపరమైన చర్యలు చేసుకునే అవకాశం ఉందన్నారు.

## గెలిపిస్తే డివిజన్ అభివృద్ధి చేసి చూపిస్తా

ప్రజాపక్షం/నలగొండ టౌన్: రెండవ డివిజన్ కార్పొరేటర్ గా తనను గెలిపిస్తే డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ జాగృతి కల్వకుంట్ల కవిత, ఏఐఎఫ్‌బి బలపరిచిన రెండవ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి భాష పాక హరికృష్ణ అన్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేట్ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా భాగంగా శుక్రవారం పట్టణంలోని పానగల్ రెండవ డివిజన్ లో సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నూకల వెంకటేశ్వర్లు,పాతూరి దయాకర్ రెడ్డి, కనుక చారి, భాష పాక వెంకటేశ్వర్లు. శారద రమ్య సైదమ్మ తదితరులు ఉన్నారు.

